# కర్నూలు | నంద్యాల
# వార్త

31 మే 2025 శనివారం పేజీలు 4


## వైసిపి పట్టణ యూత్ అధ్యక్షులుగా షేక్.మహెబుబ్‌బాషా

**: 9వవార్డు కౌన్సిలర్ సుల్తాన్ ప్రోత్సాహంతో యువత**

**: మాజీ సిఎం, మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి లకు కృతజ్ఞతలు**

**ఆత్మకూరు,మే30,ప్రభాతవార్త:** ఇటీవలే కాలంలో వైసిపి పార్టీలో రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కమిటిలలో వివిద వింగులలో అధ్యక్ష పదవులు, ప్రకటించిన నేపధ్యంలో శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు పట్టణంలో వైసిపి యూత్ అధ్యక్షులుగా షేక్.మహెబుబ్ బాషాకు కమిటిలో అవకాశం కల్పించడంతో మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహాన్‌రెడ్డి, శ్రీశైలం నియోజకర్గం మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి, నియోజకవర్గ సమన్వయ కర్త శిల్పా భూవనేశ్వరరెడ్డి, వైసిపి నియోజకవర్గ యువ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మర్యాద పూర్వకంగా మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డికి, 9వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్ ఆద్వర్యంలో హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా షేక్.మహెబుబ్ బాషా మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి వైసిపి పార్టీలో యూత్ పట్టణ అధ్యక్షునిగా అవకాశం కల్పించడం హర్షించదగ విషయమని కొనియడారు.యువతో ఉత్సహాం నింపి వైసిపి పార్టీ బలోపేతానికి అన్ని విదాలుగా కృషి చేస్తానని వివరించారు. వైసిపి పార్టీలో యువతకు పార్టీ కమిటిలలో అవకాశం కల్పించి వైసిపి జెండా మోసిన ప్రతి కార్యకర్తను గుర్తు పెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహాన్‌రెడ్డి



మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంటా యూత్ షేక్షా, సయ్యద్, ఇర్ఫాన్, షమీ, ముర్తుజావలి, మల్లికార్జున, సాయి, జాకీర్, ఖాజాఅలి, ఖదర్, తదితరులు పాల్గోన్నారు.

## ఆలూరులో పొలం పనుల్లో నిమగ్నమైన అన్నదాత..!

**- మండలంలో చల్లబడ్డ వాతావరణం**

**- ఆలూరు మండలంలో అధికవర్షం**




**ఆలూరు రూరల్, మే 30, ప్రభాతవార్త**

ఆలూరు మండలంలో వాతావరణం చల్లబడింది. గత నాలుగురోజుల నుంచి ఉష్ణోగ్రతలు అధికం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇంటి నుంచి బయటకు రావాలంటే భయపడ్డ రోజులు ఎన్నో. గత నాలుగురోజుల నుంచి మండలంలో ఒక మోస్తరు నుంచి భారీవర్షాలు కరువడంతో వాతావరణం చల్లబడింది. ఎండలు తగ్గుముఖం పట్టాయి. మూడు నాలుగురోజుల నుంచి వర్షాలు పడటంతో గత ఆదివారం నుంచి అరికెర, అరికెరతండా, కురువలి, అగ్రహారం, కురువెళ్లి, మొలగవెల్లి, పులేబీడు, తుమ్మలబీడు ప్రాంతాల్లో రైతులు తమ పొలాల్లో పత్తి నాటేపనిలో నిమగ్నమయ్యారు. ఈ విధంగా నాలుగురోజుల క్రితం కురిసిన, కురుస్తున్న వర్షాలతో రైతులు పొలంపనిలో మునిగిపోయారు. సమయానికి ప్రభుత్వం ముందస్తు వర్షాలకు ఎరువులు, విత్తనాలు అందించాలని రైతులు కోరుతున్నారు.



# వామ్మో.. జూన్..!

- తల్లిదండ్రుల్లో దడ పుట్టిస్తున్న జూన్‌నెల
- డోనేషన్లు, ఫీజులు, బ్యాగులు,పుస్తకాలు భారం
- పాఠశాలల్లో ఫీజులమోత



**ఆలూరు రూరల్, మే 30, ప్రభాతవార్త :**

**జూన్ వచ్చిందంటే తల్లిదండ్రుల్లో దడ మొదలవుతుంది. నూతన విద్యాసంవత్సరానికి కొద్దిరోజులే గడువు ఉండటంతో అందుకు అనుగుణంగా పిల్లల తల్లిదండ్రులు చదువుకోసం ఇంటి బడ్జెట్‌ను తయారుచేస్తున్నారు. అతి భారంగా మారిన పిల్లల భవిష్యత్తుకోసం సామాన్య మధ్యతరగతి, ప్రైవేటు ఉద్యోగస్తులు ఇందుకోసం కొన్ని నెలల నుంచి తమ ఖర్చులను తగ్గించుని వాయిదా వేసుకుంటున్నారు. ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం, బుక్కులు, ఖర్చులకోసం అప్పుల కోసం పరుగెత్తే పరిస్థితులు నెలకొన్నాయి. జూన్12న పాఠశాలలు తెరుచుకోనున్నాయి. ప్రభుత్వ పాఠశాలకు పుస్తకాలు కొద్దికొద్దిగా చేరుకున్నాయి. స్టేషనరీ దుకాణాల్లో పుస్తకాల అమ్మకాలు మొదలు పెట్టారు. ఒక నోటు బుక్‌పై ధరలు రూ.20నుంచి 30వరకు పెరిగాయి. మరో వైపు స్కూల్‌ఫీజులు మాటవింటే తల్లిదండ్రులు భయపడుతున్నారు. ఇంటర్మీడియట్ పూర్తిచేసుకుని ఇంజనీరింగ్, మెడిసిన్ పోయే పిల్లలు ఉంటే బంగారం వంటి వస్తువులు తాకట్టు పెట్టుకోవడానికి సిద్దమ వుతున్నారు. మరోవైపు అడ్మిషన్లు, పుస్తకాలు అయిపోతాయని ప్రైవేటు పాఠశాలలు చేస్తున్న ప్రచారం అంతా ఇంతా కాదు. దీంతో జూన్ ఖర్చుల నుంచి ఎలా గట్టెక్కాలో తెలియని పరిస్థితి పేదకుటుంబంలో కనిపిస్తుంది. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ లేకపోవడంతో వివిధరకాల ఫీజుల పేరుతో వసూలు చేస్తూ.. తల్లిదండ్రులను మానసిక క్షోభకు గురిచేస్తున్నారు.**

**యూనిఫాం ఇతర ఖర్చులు:** పాఠశాల తెరుచుకోవడంతోనే ఫీజులు చెల్లించడం ఒక భారమైతే ఇతర ఖర్చులు ఇబ్బందికి గురిచే స్తున్నాయి. పిల్లలను పాఠశాలలకు పంపడానికి యూనిఫాం, ఇతర వాటి కొనుగోలు కష్టంగా మారు తున్నది. పుస్తకాలు, డ్రెస్సులు, షూ, సాధారణ దుస్తులు, ఖర్చులు అనేక విషయాలపై తల్లిదండ్రులు లెక్కలు వేసుకుంటు న్నారు. కొన్ని పాఠశాలల్లో నోటుపుస్తకాలు పాఠ్యపుస్తకాలు బయట కొనుగోలుకు ఒప్పుకోరు. పాఠ్యపుస్తకాలు ఆ స్కూల్‌లోనే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దీంతో తల్లిదండ్రులకు ప్రైవేట్ స్కూల్ తలభారంగా మారింది. ఇందులో ప్రధానంగా బయటనోటు పుస్తకాలు రూ.20ఉండగా స్కూల్‌లో ఒక నోటు పుస్తకం రూ.50 ధర ఉండటంతో తల్లిదండ్రులు తప్పనిపరిస్థితుల్లో వారు చెప్పిన రేటుకు కొనుగోలు చేసి అప్పు సొప్పు చేసి విద్యార్థులను కార్పొరేట్ స్కూల్‌లో చేరుస్తున్నారు.

ప్రతి ఇంటికి అదనంగా రూ.20వేలనుంచి 60వేలు ఖర్చు:జూన్‌లో విద్యాసంవత్సరం ప్రారంభం అవుతుంది అంటేనే ప్రతి ఇంటిలో ఎల్‌కెజి నుంచి పదవతరగతి, ఇంటర్మీడియట్ వరకు టర్మ్‌ఫీజులు, బస్సు రవాణాతో పాటు ఇతర ఖర్చులతో కలిపితే రూ.20వేల నుంచి 60వేలు వ్యయం అవుతుంది. కార్పొరేట్ పాఠశాలలు కుప్పలు తెప్పలుగా ఉండటంతో పిల్లల చదువుకోసం మధ్యతరగతి కుటుం బాలు వాటిపై మొగ్గు చూపుతు న్నారు. కళాశాలల్లో ఫీజు రీఎంబర్స్‌మెంట్ మినహాయించి ఫీజులు లక్షల్లోనే ఉన్నాయి. నెలకు హాస్టల్ ఫీజులు అదనంగా ఉంటాయి. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు వేలల్లో ఉండగా దీనికి తోడు ఈవెంట్ పేరుతో అదనపు వసూలు చేస్తున్నారు. పుస్తకాలతో పాటు బ్యాగులు, టిఫిన్ క్యారియర్లు రేట్లు మండిపోతున్నాయి. అయితే వీటన్నింటికి ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్‌లో ఫీజులు పెంచడంతో జూన్ నెల వచ్చిందంటే తల్లిదండ్రుల గుండెల్లో దడపుడుతుందని చెప్పవచ్చు. అయితే కూటమి ప్రభుత్వం జూన్‌నెలలో తల్లికి వందనం క్రింద ఎంతమంది ఉంటే అంతమందికి రూ.15వేలు అందిస్తామని నారాచంద్రబాబు నాయుడు ఎన్నికల్లోహామీ ఇచ్చి మహానాడులో స్కూల్ ఒపెన్ అయ్యే సమయానికి ప్రతి తల్లి ఖాతాలో ఎంతమంది ఉంటే అన్ని రూ.15 వేలు జమ చేస్తామని ప్రకటించారు. ఖాతాలో వేస్తే కొంచెమైనా తల్లి దండ్రులకు ఉపశమనం కలుగు తుందని కొంతమంది తల్లిదండ్రులు అంటున్నారు. ఇప్పటికైనా జూన్ 12లోపు కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తల్లికి వందనం క్రింద ప్రతి విద్యార్థికి రూ.15వేలుచెల్లిస్తే తల్లిదండ్రులకు కొంచెమైనా భారం తగ్గుతుందని వారు అంటున్నారు.

## ఎవడైతే నాకేంటి నేను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిని..!

**బనగానపల్లె రూరల్ మే 30 ప్రభాతవార్త:**

బనగానపల్లె పట్టణంలోని స్థానిక అవుకు మెట్ట రహదారులని తమడ పల్లె రోడ్డులో గల మద్యం దుకాణంలో ఒక సాధారణమైన ప్రభుత్వ ఉద్యోగి కాదు, అతను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి అయినప్పటికీ, నను ఎవరు పీకలేరు నాకు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని తన విధులను, నిర్వహించకుండా, అలాగే తన ఉద్యోగానికి హాజరుకాకుండా నిత్యం మద్యం సేవిస్తూ ఉండడం గమనార్హం. ఏది ఏమైనప్పటికీ సదరు ఉద్యోగి కఠిన నియమ నిబంధనలు ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటు న్నారు.. ఇలాంటి ఉద్యోగులను ఆదర్శంగా తీసుకొని చాలా వరకు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు ఇబ్బందులకు గురవుతారని పలువురు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ అలాంటివారిని సస్పెండ్ చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. తద్వారా ఇతరులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడకుండా భయాందోళనకు గురవుతారని వారు అభిప్రాయపడుతున్నారు....



## ఉపాధిలో.. ఇదేమి దోపిడీ స్వామీ..!

- : మస్టర్లలో డబల్ డబల్ ఫోటోల నమోదు
- : సొమ్ము చేసుకుంటున్న ఫీల్డ్ అసిస్టెంట్లు
- : పనులు చేయకుండనే పేర్ల నమోదు
- : అవినీతికి చిరునామాగా జలదుర్గం

**గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించడం కోసం రూపొందించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో అక్రమాలకు చిరునామాగా మారింది. ప్రజలకు జీవనోపాధి కల్పించాల్సిన ఉపాధి పనులు అక్రమార్కులకు కాసులు కురిపించే కల్పవృక్షంగా మారింది. నేతలకు, అధికారగణాలకు అక్రమ సంపాదనకు మార్గంగా నిలిచింది. మస్టర్లలో డబల్ డబల్ ఫోటోలు, పేర్లు నమోదు చేసి దర్జాగా నిధులను దోపిడి చేస్తున్నారు. మండలంలోని గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులలో జరుగుతున్న..**

**అవినీతిపై ప్రభాతవార్త కథనం.**



**ప్యాపిలి మే 30 ప్రభాతవార్త:** మండలంలోని జలదుర్గం గ్రామం అవినీతికి కేరాఫ్ గా మారిందని స్థానికులు చమత్కరిస్తున్నారు. ఉపాధి హామీ పనులు మస్టర్లలో డబల్ డబల్ ఫోటోలు, పేర్లను ఫీల్డ్ అసిస్టెంట్లు నమోదు చేస్తూ దోచుకుంటున్నారు. పర్యవేక్షించాల్సిన టెక్నికల్ అసిస్టెంట్లు కూడ అవినీతిలో భాగస్వాములుగా మారు తున్నారు. ఏటేటా నిర్వహిస్తున్న సామాజిక తనిఖీ బహిరంగ సభలు నిర్వహించి మొక్కుబడిగా లెక్కలు చేసి తక్కువ సొమ్మును రికవరిని చూపించి పెద్ద మొత్తంలో జరిగిన దోపిడీని ఉన్నతాధికారులు న్యాయబద్ధం చేస్తూ అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారు. రాజకీయ అండదండలతో ఉపాధి పనుల్లో మాస్టర్లలో విచ్చలవిడిగా పేర్లు నమోదు చేసి ఫీల్డ్ అసిస్టెంట్లు సొమ్ము చేసుకుంటున్నప్పటికీ టిఏలు ఏపీవోలు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అదే విధంగా ఎన్.రంగాపురం గ్రామంలో కూడ ఉపాధి పనులు చేయకుండనే డబల్ ఎంట్రీలు చేసుకుని సొమ్ము చేసుకుంటున్నట్లు గ్రామస్తులు విమర్శిస్తున్నారు. నేతల ఒత్తిడి వల్ల అధికారులు పట్టించుకోక పోవడం వల్ల ఉపాధి పనులు సక్రమంగా జరగడం లేదు.. పనులకు రాకుండానే మాస్టర్లో హాజరు వేసుకొని వారి అకౌంట్లో డబ్బులు జమ అయినప్పుడు ఒక్కొక్కరు రూ 300లు ఇవ్వాల్సిందేనని, ఇవ్వక పోతే మాస్టర్ లో హాజరు వేయ మని ఫీల్డ్ అసిస్టెంట్లు చెపుతు న్నారని కూలీలు పిర్యాదు చేస్తున్నారు. ఉపాధి హామీ పనులలో అవకతవకల వల్ల పేదలకు పని దొరకక వలసల బాట పడుతున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి ఉపాధి హామీ పనులలో జరుగుతున్న అక్రమాలపై విచారించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు...

## పరిశ్రమల స్థాపనకు సహకరించండి..

**: నిర్దేశిత గడువులోపు అనుమతులు ఇవ్వండి**

**: టమోటా ప్రాసెసింగ్ యూనిట్ పనులు వేగవంతం కావాలి**

**: ఉల్లి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి**

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, మే 30, ప్రభాత వార్త :** పరిశ్రమల స్థాపనకు వీలుగా నిర్దేశించిన గడువు లోపు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులకు అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు... పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కు సంబంధించి 09 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటికి వేగవంతంగా అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ ఈ ఈ ని ఆదేశించారు.. టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణ పనులు ఎంతవరకు వచ్చాయని కలెక్టర్ ఆరా తీశారు..ల్యాండ్ లెవెలింగ్, ముళ్ళ పొదల తొలగింపు పూర్తయిందని, సోమవారం మెటీరియల్ వస్తోందని ఏపీఎంఐపీ పిడి కలెక్టర్ కు వివరించారు. ఉల్లి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు దేవనకొండ మండలం ఈదుల దేవర బండ గ్రామంలో 10 ఎకరాలను కేటాయించడం జరిగిందని, ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఇందులో ఎం ఎస్ ఎం ఈ పార్కు ఏర్పాటు చేయడం జరుగుతోందని, ఇందుకు సంబంధించి



త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఐఐసీ జడ్ఎం ను ఆదేశించారు.. బనవాసి టెక్స్టైల్ పార్కు లో త్వరితగతిన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఏపీఐఐసీ జడ్ఎం ను ఆదేశించారు..అలాగే మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు కూడా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇండస్ట్రీస్ జిఎం ను ఆదేశించారు.. రూ.1.61 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలు పరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 24 క్లెయిమ్ లకు రూ.1.61 కోట్లకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పెట్టుబడి రాయితీ క్రింద 17 క్లెయిమ్స్ కు రూ. 1,57,50,166/ , వడ్డీ రాయితీ కింద ఒక క్లెయిమ్ కు రూ. 13,813/, విద్యుత్ ఖర్చు రీయింబర్స్‌మెంట్ క్రింద ఒక క్లెయిమ్ కు సంబంధించి రూ 36,663/, సేల్స్ టాక్స్ రీయింబర్స్‌మెంట్ క్రింద 5 క్లెయిమ్స్ కు సంబంధించి రూ.3,35,265/ లు పారిశ్రామిక ప్రోత్సాహకాల కింద ఆమోదం తెలపడం జరిగిందన్నారు. కేటగిరీల వారీగా జనరల్ కేటగిరీ లకు 7, ఎస్సీ లకు 15, ఎస్ టి లకు 2 మొత్తంగా 24 మందికి ప్రోత్సాహకాలు మంజూరు చేశామని కలెక్టర్ వివరించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ ఇన్చార్జి జిఎం అరుణ, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఏపీ ఎంఐపీ పిడి ఉమా దేవి,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ కిషోర్ కుమార్ రెడ్డి, ఐలా ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, జిల్లా దళిత్ ఇండస్ట్రీస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిలీప్ కుమార్, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శులు విధుల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదు

**- ప్రజలకు జవాబుదారితనంగా పనిచేయాలి : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**పాములపాడు రూరల్, మే 30, ప్రభాతవార్తః** ప్రజల సమస్యలను పెడచెవిన పెట్టి విధుల పట్ల అలసత్వం వహిస్తే తగిన మూల్యం చెలి ంచు కుంటారని పంచాయితీ కార్యదర్శులపై నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ఆగ్రహం వ్యక్తపరిచారు. పాములపాడు ఎంపీడిఓ కార్యాలయం నందు శుక్రవారం ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కారవేదిక నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు పలు సమస్యలు తీసుకువచ్చారు. వాడాల గ్రామంలో ఎస్సీ కాలనీకి గత 10 తాగునీరు రాలేదని ఎమ్మెల్యేకు ఫిర్యాదుచేయగా పంచాయితీ కార్యదర్శిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తపరిచారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తే నా నియోజకవర్గంలో పనిచేయాల్సిన అవసరం లేదని గట్టిగా హెచ్చరించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి గ్రామాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా జవాబుదారితనంగా పనిచేయాలని సూచించారు. ప్రజలు పిజిఆర్ఎస్ లో సమస్యలపై ఫిర్యాదుచేసినట్లతే వారి సమస్యపూర్తి అయితేనే అధికారులతో ఫోటో దిగాలని మధ్యవర్తలు వచ్చి ఫోటో దిగితే మీపని పెండింగ్‌లోనే ఉంటుందని సమస్య పూర్తి అయిన తరువాతనే అధికారులతో ఫోటో దిగాలన్నారు. ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఈకార క్రమంలో ప్రతిఒక్కరి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. సమస్యలు పరిష్కరించని అధికారులపై చర్యలు ఉంటారని తెలిపారు. పాములపాడు గ్రామంలో బస్టాండ్ కేంద్రంలో టాయిలెట్స్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని, ఇంకా ఎందుకు పనులు ప్రారంభించలేదని అధికారులకు చురకలు అంటించారు. అంగన్‌వాడీ కేంద్రానికి రస్తా సమస్య సూపర్‌వైజర్ ఎమ్మెల్యే దృష్టికి తేగా తక్షణమే రస్తా సమస్యను పరిష్కరించాలని తహశీల్దార్, పంచాయితీ కార్యదర్శిని అదేశించారు. పాములపాడు ఎస్సీ కాలనీలో విద్యుత్ స్థంబాల సమస్య ఉందని మాలమహానాడు నాయకులు అంకన్న ఎమ్మెల్యే దృష్టికి తేగా స్థంబాలను ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని విద్యుత్ ఏఈకి అదేశించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సరోజి వర్జినియా, తహశీల్దార్ సుభద్రమ్మ, ఇంచార్జీ ఎంపీడిఓ గాయత్రి, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## గాజులదిన్నె ప్రాజెక్టు క్రస్టు గేట్లను పరిశీలించిన ఇరిగేషన్ ఈఈ

**గోనెగండ్ల,మే,30,ప్రభాతవార్త** గాజులదిన్నె ప్రాజెక్టు క్రస్టు గేట్లను శు క్రవారం జిల్లా ఇరిగేషన్ ఈఈ పాంగురంగయ్య పరిశీలించారు. ప్రాజెక్టు కు ఉన్న ఆరు గేట్లలో నాలుగు గేట్లు పూర్తి స్థాయిలో మర్మత్తు అయ్యాయి. మిగతా రెండు మర్మత్తు పూర్తి కాలేదు. వర్షాలు ప్రారంభం కావడంతో గేట్ల మర్మత్తు పనులు వేగవంతంగా చేయాలని ఈఈ పాండురంగయ్య జీడీపీ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జీడీపీలో ఎంత నీరు



ఉన్నది, ప్రస్తుతం కురిసిన వర్షాలకు వరద నీరు వచ్చి చేరిందా లేదా, చేరితే ఎంత చేరిందని డీఈ విజయ్‌కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. గేట్లకు జరిగే మర్మత్తు పనులను దగ్గర ఉండి పరిశీలించారు. వర్షాల కారణంగా ప్రాజెక్టు కు వరద నీరు ఎక్కువ స్థాయిలో వస్తు నీటి విడుదలకు ఏమైనా ఇబ్బంది ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఎంత వరదనీరు వచ్చినా ఏలాంటి ఇబ్బంది లేదని జీడీపీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉగ్రనరసింహులు సిబ్బంది

## రెండు స్కూటర్లు ఢీకొని వ్యక్తిమృతి..!

**- కేసు నమోదు చేసిన పోలీసులు**

**నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలిస్ స్టేషన్ పరిధిలోని చెట్నహాళ్ళి గ్రామ సమీపంలో శుక్రవారంజరిగిన రోడ్డు ప్రమాదంలో ఓవ్యక్తి మృతిచెందగా ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాల మేరకు**

**మంత్రాలయం,మే 30,ప్రభాతవార్త:** చెట్నహాళ్ళి గ్రామానికి చెందిన కురువ రాముడు(61) తమపొల ంలో నుండి స్కూటర్‌పై రోడ్డుపైకి వస్తుండగా మంత్రాలయం నుండి మాధవరం వైపు వెళుతున్న పాండు,రఘు అనేఇద్దరు స్కూటర్‌పై వెళుతూ రాముడు స్కూటర్‌ను బలంగా ఢీకొట్టారు. ఈ స ంఘటనలో రాముడు అక్కడికక్కడే మృతిచెందగా పాండు,రఘులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచార ం తెలుసుకున్న మంత్రాలయం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. గాయాలైన ఇద్దరిని మెరుగైన వైద్యం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాముడి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కుటుంబ పెద్దదిక్కు మృతిచెందడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. మంత్రాలయం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# ఆర్యవైశ్య సంఘాలతో రాజకీయం చేయొద్దు..?

: ఆత్మకూరు ఆర్యవైశ్య ఎన్నికల్లో గోల్‌మాల్

: ఆర్యవైశ్య సంఘం సెక్రటరి జక్క గురుప్రసాద్

: 3 విడతలో జరిగిన ఆర్యవైశ్య సంఘ ఎన్నికల్లో ఇష్టారాజ్యం

: నియోజకవర్గ ప్రజాప్రతినిధి పేరును తప్పుదారి పట్టిస్తున్న ఆర్యవైశ్యులు

: ప్రశ్నించినందుకు నన్ను సెక్రటరి పదవి నుంచి తొలగించే ప్రయత్నం

**ఆత్మకూరు,మే30,ప్రభాతవార్త:** ఇటివలే కాలంలో ఆత్మకూరు పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో రాజకీయాలతో ప్రమయం లేకుండా ఎన్నికలు నిర్వహించి ఇరువర్గాల అభ్యర్థుల మధ్య పోటాపోటీగా కొనసాగించడం అందరికి తెలిసిన విషయమేనని ఆర్యవైశ్య సంఘం సెక్రటరి జక్క గురుప్రసాద్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో 3విడతలో ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో గోల్‌మాల్ జరగడం విడ్డురంగా ఉందని వివరించారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధి పేరును తప్పుదోవ పటిస్తూ రాజ్యం మేలుతున్న కొందరి ఆర్యవైశ్యులు రాజకీయంను చేయొద్దని మీడియా ముందు ధ్వజమెత్తారు. పట్టణ ఆర్యవైశ్యల ఎన్నికల్లో ఏకగ్రీవం పేరుతో గతంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుని ప్రజాప్రతినిధి పేరు చెపి ్ర బెదరించిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు.



ఊరి చిరవరిన మా అనుచరులు ఉన్నారు. నువ్వు ఆర్యవైశ్య సంఘం నాయకుడిగా దిగిపోవాలంటూ బెదరించిన సందర్భాని నా కళ్ళతో నేను చూడడం జరిగిందని అన్నారు. రెండో విడతలో మండల స్థాయి ఆర్యవైశ్య ఎన్నికలు జరిగిన్నపుడు ఏకగ్రీవం పేరుతో ఇష్టారాజ్యంగా నిర్వహించారని వివరించారు. మూడో విడత మహిళల ఆర్యవైశ్య ఎన్నికల్లో తమకు నచ్చిన వారిని అధ్యక్ష పదవి కట్టబెట్టడం ఎంత వరకు న్యాయం అని మీడియా ముందు తెలియజేశారు. ఏదిఏమైన్నప్పటికి ఆర్యవైశ్య సంఘంలో బెదరింపులతో రాజకీయాలు చేయొద్దని సంఘంలో ఎవరికి ఇచ్చే ప్రాధాన్యత వారికి ఇవ్వాలన్నారు. ఎన్నికల్లో గోల్‌మాల్ జరిగిన విషయాని ప్రశ్నించినందుకు ఆత్మకూరు ఆర్యవైశ్య సెక్రటరిగా నన్నుతొలగించే ప్రయత్నంలో ఆర్యవైశ్యులు ఉన్నారని జక్క గురుప్రసాద్ మీడియా ముందు ఆర్యవైశ్య సంఘంలో జరిగిన కమిటిల నియామకాలలో గోల్‌మాల్‌పై మీడియా ముందు వెల్లడించారు.

# నిరుపేదలకు ఇంటి స్థలాలను మంజూరు చేయాలి

– సీపీఐ నాయకుల డిమాండ్

**దేవనకొండ, మే30, ప్రభాతవార్త;** కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్ధానం మేరకు ఇంటి స్థలాలను పంపిణీ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసారావు, పట్టణ సహాయ కార్యదర్శి రాజశేఖర్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో ఇంటి స్థలాలపై జూన్ 2వ తేదీన తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టే ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో అనేక హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు



చేయకుండా కాలయాపన చేస్తోందన్నారు. గ్రామాల్లో రెండు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో సెంటు, అర సెంటు ఇంటి స్థలాలు ఇచ్చారని, దీంతో నివాసయోగ్యానికి అవి పనికిరాకుండా పోయాయన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం మండల గౌరవాధ్యక్షులు వై.కందప్ప, సీపీఐ నాయకులు శేఖర్, రవి, భాస్కర్, మహబూబ్‌బాషా, టైలర్ రామంజి, మధు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు సభ విజయవంతం పట్ల హర్షం..!

– మహానాడు సభ విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేసిన టీడీపీ మండల కన్వీనర్



**దేవనకొండ, మే30, ప్రభాతవార్త;** కడప జిల్లాలో జరిగిన టీడీపీ మహానాడు సభ విజయవంతం పట్ల దేవనకొండ మండల టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడపలో జరిగిన టీడీపీ మహాసభకు రాయలసీమ నుండే గాక రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాదిగా టీడీపీ పార్టీ కుటుంబ సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొన్నార న్నారు. దేవనకొండ మండలం నుంచి తెలుగు తమ్ముళ్లు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నార న్నారు. సభ సక్సెస్ కావడం పట్ల టీడీపీ నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్తేజం వెల్లివిరిసిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, మల్లికార్జునగౌడ్, రాజశేఖర్ గౌడ్, నాగరాజుగౌడ్, రామారావునాయుడు, టీడీపీ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ మహానాడు విజయవంతం కావడానికి సహకరించిన దేవనకొండ మండల టీడీపీ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలకు మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# యాగంటి ఒక ప్రసిద్ధ.. శైవ క్షేత్రం..!

**భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల జిల్లాలో శ్రీ శ్రీబ్రహ్మం గారు నివసించిన బనగానపల్లి పట్టణానికి సమీపంలో ఉన్న పుణ్యక్షేత్రమే యాగంటి. ఈ దేవాలయం వైష్ణవ సంప్రదాయంలో నిర్మింపబడింది. ఆహ్లాదకరమైన ప్రకృతి సౌందర్యంతో పరవశింపచేసే పుణ్యక్షేత్రాలలో యాగంటి ఒకటి.ఇక్కడ ప్రతిష్టించిన నంది విగ్రహం అంతకంతకూ పెరుగుతూ వుంటుంది, ప్రతి 20 సంవత్సరాలకు ఒక అంగుళం పెరుగుతుందని పురావస్తు శాఖ వారు ధృవీకరించారు. యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయం బనగానపల్లె పట్టణానికి 14 కి.మీ.ల దూరంలో ఉన్న పాతపాడు అనే గ్రామం సమీపంలో నెలకొనివుంది. అగస్త్య మహర్షి తపస్సు చేసిన గుహ, వీరబ్రహ్మేంద్రస్వామి తపస్సు చేసిన గుహ వంటి పేర్లతో ఇక్కడి చారిత్రక, పౌరాణిక గాథలు ముడిపడివున్నాయి. యాగంటి ఆలయంలోని నంది విగ్రహానికి "యాగంటి బసవన్న" అని పేరు. "కలియుగం అంతమయ్యేనాటికి యాగంటి బసవన్న లేచి రంకె వేస్తుందని శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు కాలజ్ఞానంలో వర్ణించారు". శ్రీ అగస్త్య మహర్షి శాపం వల్ల ఈ గ్రామంలో కాకులు ఉండవని ప్రతీతి.**

**బనగానపల్లె మే30, ప్రభాతవార్త :**

**ఆలయ చరిత్ర :** యాగంటి దేవాలయం 15వ శతాబ్దంలో విజయనగర సామ్రాజ్య పాలకులు సంగమ వంశానికి చెందిన హరిహర బుక్క రాయలుచే నిర్మింపబడింది.

**స్థల పురాణానికి చెందిన ఒక కథ:** ఆలయ ప్రాంగణంలో ఉన్న ఒక గుహలో తపస్సు చేసిన శ్రీ అగస్త్య మహా మునీశ్వరుడు ఇక్కడ శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఆలయం నిర్మించాలని తలపెట్టారు. కానీ ప్రతిష్ఠించదలిచిన విగ్రహం కాలి బొటన వ్రేలు గోరు విరగడం వల్ల స్వామి వారిని ప్రతిష్ఠించ లేదు. నిరాశకు లోనైన మునీశ్వరులు శివుని కొరకు తపస్సు చేశారు. పరమేశ్వరుడు ప్రత్యక్షమై స్థలం కైలాసాన్ని పోలి వున్నందున శివున్ని ప్రతిష్ఠించమని చెబుతాడు. అపుడు మునీంద్రుడు ఒకే శిలపై పార్వతీ సమేతుడై ఉమామహేశ్వరుడుగా భక్తులకు దర్శనమివ్వాలని శివుని కోరతాడు.

**రెండవ కథ:** చిట్టెప్ప అనే శివ భక్తుడు శివుని కొరకు తపస్సు చేశాడు. శివుడు ఒక పులిలాగ ఆయనకు కనబడతాడు. అపుడు పరమేశ్వరుడు తనకు పులి రూపంలో ప్రత్యక్షమైనాడని గ్రహించిన చిట్టెప్ప "నేగంటి శివను నే కంటి" అంటూ ఆనందంతో నృత్యం చేశాడు. ఆలయానికి దగ్గరలో చిట్టెప్ప గుహ వుంది.

ఇది దేశంలో చాలా ప్రసిద్ధి చెందిన ఆలయం. భారత దేశానికి చెందిన గొప్ప రాజవంశాల చేత యాగంటి శ్రీ ఉమామహేశ్వర ఆలయం పోషింపబడింది. యాగంటి క్షేత్రంలో ప్రధాన ఆలయంలో శ్రీ ఉమామహేశ్వరుని లింగం ఉంది. శివుడు, పార్వతి, నంది ఈ ఆలయంలోని దేవతామూర్తులు. ప్రతి సంవత్సరం శివరాత్రినాడు యిక్కడ శివ భక్తులచే ఘనంగా ఆరాధన జరుగుతుంది.

**పుష్కరిణి :** ఇక్కడ వున్న నందీశ్వరుని విగ్రహం ప్రధానమైనది. తరువాత ఆలయ ప్రాంగణంలో ఉన్న చిన్న కోనేరు. ప్రకృతి ఒడిలో పుట్టిన జలధార పర్వత సానువుల్లో సంవత్సరం పొడవునా ప్రవహిస్తూ ఒక చిన్న నంది విగ్రహం నోటి నుంచి ఆలయ ప్రాంగణంలోని కోనేరు లో చేరుతుంది. ఏ కాలంలో నైనా కోనేరు లోని నీరు ఒకే మట్టంలో వుండడం విశేషం. ఈ కోనేరులోని నీరు పుష్కరిణికి చేరుతుంది. ఇందులోని నీటికి ఔషధ గుణాలున్నాయని, ఇందులో స్నానమాచరిస్తే సర్వ రోగాలు నయమోతాయని భక్తుల నమ్మకం. అగస్త్యుడు పుష్కరిణిలో స్నానమాచరించిన తర్వాత శివున్ని ఆరాధించేవారు.

పుష్కరిణి నుండి ఆలయానికి వెళ్ళడానికి సోపాన మార్గం ఉంది.

ప్రధాన గోపురం ఐదు అంతస్తులు కలిగి ఉంది. దీన్ని దాటగానే రంగ మంటపం, ముఖ మంటపం, అంతరాళం, ఉన్నాయి. గర్భాలయంలో లింగ రూపంపై ఉమా మహేశ్వరుల రూపాలు కూడా ఉన్నాయి.

**సహజసిద్ధమైన గుహలు యాగంటి గుహాలయ దృశ్యం**

యాగంటిలో సహజ సిద్ధంగా ఏర్పడిన కొండగుహలు మనని ఆశ్చర్య చకితులను చేస్తాయి. ఆలయానికి ఉత్తరాన శ్రీ అగస్త్య మహాముని వారి గుహ, ఆలయ ముఖద్వారానికి ఉత్తరాన శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గుహ, పుష్కరిణికి ఉత్తరాన శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి గుహ వున్నాయి.

**శ్రీ అగస్త్య మహాముని వారి గుహ**

ఈ గుహలో శ్రీ అగస్త్య మహాముని వారు తపస్సు చేసినట్లు చెబుతారు. ఈ గుహలోకి వెళ్ళడానికి 120 నిటారు మెట్లు వుంటాయి. ఈ గుహలో ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన శివలింగం, ఆదిశేషుని ఆకారాలు పడమటి వైపు కనిపిస్తాయి. ఇక్కడి నుండి ఇతర గుహలకు, పలు పుణ్య క్షేత్రాలకు సొరంగ మార్గాలు వున్నట్లు చెబుతారు.

**శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గుహ**

శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహం మొలిచే సమయంలో కాలి బొటనవేలు గోరు విరిగింది. ఈ విధమైన అసంపూర్ణ విగ్రహం పూజలనందు కొనకూడదు. అందువల్ల ఈ విగ్రహాన్ని ఈ గుహలో శ్రీ అగస్త్య మహర్షి ప్రతిష్ఠించాడు. ఈ విగ్రహం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నిర్మాణానికి ముందే ప్రతిష్టింపబడింది. శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారు తన కాల జ్ఞానంలో ఈ స్థలం తిరుపతికి ప్రత్యామ్నాయంగా మారుతుందని రాశారని చెబుతారు. ఈ గుహలోకి వెళ్ళడానికి మెట్లు కొంత సౌకర్యంగా వుంటాయి.



ప్రసిద్ధ నమ్మకాలు యాగంటి బసవన్న

ఇక్కడి ముఖ మంటపంలో స్వయంభువుగా వెలసిన బసవన్న విగ్రహంలో జీవకళ ఉట్టిపడుతూ ఉంటుంది. దానిని చూడగానే లేచి రంకె వేయడానికి సిద్ధంగా ఉందేమోనని అనిపిస్తుంది. ఈ బసవన్న అంతకంతకు పెరిగిపోతూ ఉంటోందన్న (సంవత్సరానికి ఒక అంగుళం పెరుగుతుంది)



## భార్య అత్త పై కొడవలితో దాడి..!

: ఇద్దరికీ తీవ్ర గాయాలు

: కేసు నమోదు చేసిన ఎస్ఐ నిరంజన్ రెడ్డి

**పెద్దకడబూరు మే 30 ప్రభాతవార్త:** భార్య కాపురానికి రాలేదని కట్టుకున్న భర్త అతని భార్య అత్త పై ఎరుకలి కొడవలితో దాడి చేయడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయని వారిని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై నిరంజన్ రెడ్డి శుక్రవారం విలేకర్లకు తెలిపారు మండల ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలో కంబదహాల్ గ్రామానికి చెందిన మద్దికేర జయంతిని 16 సంవత్సరాల క్రితం ఆలూరు మండలం అంగస్కల్ గ్రామానికి చెందిన మద్దికేర నేమిరెడ్డి అలియాస్ వేమిరెడ్డికి ఇచ్చి పెళ్లి చేశారని వారికి ఇద్దరు కొడుకులు ఉండగా కొడుకులు భర్త దగ్గరే ఉంటున్నారని సంసార విషయంలో భార్యాభర్తల మధ్య మనస్పార్ధాలు రావడంతో గత మూడు సంవత్సరాల నుంచి జయంతి పుట్టినిల్లు అయిన కంబదహాల్ గ్రామంలో తల్లి జయమ్మ వద్ద ఉంటూ జీవనం కొనసాగిస్తుందన్నారు విడాకులు కోసం కోర్టులో దరఖాస్తు కూడా చేసుకున్నారన్నారు భర్త వేమిరెడ్డి పదేపదే భార్యను ఫోన్లో బెదిరించేవాడని శుక్రవారం భర్త కంబదహాల్ గ్రామానికి వచ్చి ఇంటి దగ్గర ఉన్న భార్య అత్తపై వెంట తెచ్చుకున్న ఎరుకలి కొడవలితో ఇష్టం వచ్చినట్లు దాడి చేయడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయని చికిత్స నిమిత్తము ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేమిరెడ్డి పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు



## బసలదొడ్డి ఈరన్న కుటుంబ సభ్యులను పరామర్శించిన నరవ

: చిన్నారి వేద మృతి బాధాకరం



**పెద్దకడబూరు మే 30 ప్రభాతవార్త:** టిడిపి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న మనవరాలు అతని కుమారుడు మల్లికార్జున జ్యోతి దంపతులకు చెందిన కూతురు వేదవతి గురువారం రాత్రి అకస్మాత్తుగా విద్యుత్ ప్రమాదంలో మృతి చెందడంతో సమాచారం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమకాంత్ రెడ్డి టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి రామ్ రెడ్డి సురేష్ నాయుడు మాలపల్లి లక్ష్మన్న మీసేవ ఆంజనేయులు మల్లికార్జున నరసన్న తదితర పలువురు టిడిపి నాయకులు శుక్రవారం బసలదొడ్డి గ్రామానికి వెళ్లి ఈరన్న ను చిన్నారి తల్లిదండ్రులు మల్లికార్జున జ్యోతిని పరామర్శించారు చిన్నారి విద్యుత్ ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు చిన్నారి మృతి చాలా బాధాకరమని ఇంట్లో పిల్లలు ఆడుకునేటప్పుడు తల్లిదండ్రుల కుటుంబ సభ్యులు ప్రత్యేక దృష్టి సారించాలని ఇలాంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరమన్నారు చిన్నారి తల్లిదండ్రులు ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు

## కార్మిక హక్కుల పరిరక్షణకై ఉద్యమించే వేగుచుక్క సిఐటియు




**ఆత్మకూరు,మే30,ప్రభాతవార్త:** కార్మిక హక్కుల పరిరక్షణ కై ఉద్యమించే వేగుచుక్క సిఐటియు అని సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, శుక్రవారం పట్టణంలో సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐటియు జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐక్యత పోరాటం నినాదంతో 1970, మే 30న ఏర్పడిన సిఐటియు దేశంలో అతిపెద్ద కార్మిక సంఘంగా, కార్మిక హక్కుల పరిరక్షణకై ఉద్యమించే వేగుచుక్క సిఐటియు అన్నారు. దేశంలో ఏ మూల కార్మికులకు సమస్య ఉన్న ప్రతి కార్మికుడు గుర్తించే సంఘంగా సిఐటియు కార్మికుల హృదయానికి హత్తుకునేల పోరాడుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, కనీస వేతనం అమలు, సమాన పనికి సమాన వేతనం, కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రణదీర్, ఆనంద్‌బాబు, వీరన్న, రాజేష్, శ్రీను, బాషా, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన తెదేపా నాయకులు

**వెల్దుర్తి,మే30,ప్రభాతవార్త**

వెల్దుర్తి పట్టణంలోని ఎబిఎం చర్చి నందు శుక్రవారం జరిగిన తెదేపా నాయకులు ముత్యాల పౌలు కుమారుడు సురేంద్రకుమార్,రాణిల వివాహానికి జిల్లా,మండల తెదేపా నాయకులు హాజరయ్యారు.ఈ వివాహ వేడుకలకు జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు, మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,మండల తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,రామక్రిష్ణఆచారి,పుల్లగుమ్మి వెంకటేశ్వరరెడ్డి, చిన్నగోపాల్‌గౌడ్, రామచంద్రనాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్,నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# పేదలకు ఇళ్లస్థలాలు దక్కేంతవరకు ఉద్యమాలు ఆగవు

**– జూన్2న పేదలకు ఇళ్లస్థలాల కోసం ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయండి**




**నంద్యాల, మే 30, ప్రభాతవార్త ప్రతినిధి:** అర్హులైన నిరుపేదలు ఇచ్చిన అర్జీలను సత్వరమే పరిశీలించి ఇళ్లస్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5లక్షలు ఇవ్వాలని కోరుతూ సిపిఐ రాష్ట్రసమితి పిలుపుమేరకు జూన్ 2న జిల్లాలోని అన్ని మండలాల్లో గతంలో ఇచ్చిన అర్జీదారులతో మండల తహశీల్దారు కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు పిలుపునిచ్చారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయం నందు జూన్2వ తేదీ మండల కార్యాలయం ఎదుట జరుగు ధర్నా వాల్‌పోస్టులు శుక్రవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, సిపిఐ ఫక్రుద్దీన్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.సుంకయ్య, మోటారాముడు, సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సంజీవులు, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సోమన్న, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, ఎఐటియుసి పట్టణ అధ్యక్షులు భూమినిశ్రీనివాసులు, గోస్పాడు మండల కార్యదర్శి జి.హరినాథ్, సహాయకార్యదర్శి జిలానీబాషలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్ పథకాల అమలుచేయడంలో భాగంగా ప్రతిపేదవాడికి పట్టణ ప్రాంతాల్లో రెండుసెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.4లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. సంవత్సరకాలం అయినా అమలుచేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. రాష్ట్ర, జిల్లాలో రెవెన్యూ ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ భూములు లక్షలాది ఎకరాల భూకబ్జాకు గురైనాయని వాటిపై ప్రభుత్వ అధికారులు మౌనం వీడటం లేదని, ఇప్పటికైన ప్రభుత్వ భూములను గుర్తించి ప్రతి పేదవాడికి ఇళ్లస్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో భూపోరాటాలు నిర్వహించి ప్రతి పేదవాడికి నివాసస్థలం అందిస్తామని రంగనాయుడు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ఇళ్లస్థలాలకు ఇచ్చిన అర్జీలను పరిశీలించి ఇళ్లస్థలాలు, ఇంటినిర్మాణానికి రూ.5లక్షలు కేటాయించాని సిపిఐ నాయకులు డిమాండు చేశారు.

## మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వీధికుక్కల స్వైరవిహారం, దోమలపై చర్చించండి



**నంద్యాల, మే 30, ప్రభాతవార్త:**
నంద్యాల మున్సిపల్ కారా ్యలయంలో శనివారం జరిగే మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వీధికుక్కల స్వైరవిహారం, దోమల సమస్యను లేవనెత్తి సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సిపిఐ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ కోరారు. ఈ సమావేశంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి జి.సోమన్న , ఎఐటియుసి పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, మహిళా సంఘం పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, నాయకులు రవి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో వీధికుక్కలు, పిచ్చికుక్కలు స్వైరవిహారం చేస్తూ పిల్లలను వృద్దులను మహిళలను కరుస్తూ భయబ్రాంతులకు గురిచేస్తున్నప ్పటికి మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇటీవల బేతంచెర్లలో ఒక పిల్లవాడిని వీధికుక్కలు చంపాయన్నారు. నంద్యాలలో పలుమార్లు వార్డులలో పిల్లలను,మహిళలను విచక్షణారహితంగా కుక్కలు కరవగా వారు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందారన్నారు. అయినా ఈ సమస్యపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదన్నారు. వీధికుక్కల గురించి ఎన్ని సార్లు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నాలు చేసి కలెక్టరుకు విజ్ఞాపన పత్రాలు ఇచ్చినా ఫలితం లేదన్నారు. పట్టణంలో దోమలు వృద్ధి చెంది పట్టణ ప్రజలకు కంటిమీద కునుకులేకుండ చేస్తున్నాయన్నారు. ఇప్పుడు వర్షాలు మొదలయ్యాయని దోమల వల్ల ప్రజలకు డెంగూ, మలేరియా వంటి సీజన్ వ్యాధులు ప్రబలే ప్రమాదముందన్నారు. ఈ సమస్యలపై శనివారం జరిగే కౌన్సిల్ సమావేశంలో వార్డు కౌన్సిలర్లు గళం విప్పాలని సిపిఐ పట్టణ సమితి తరపున కౌన్సిలర్లకు విజ్ఞప్తి చేశారు.

## సివిల్ సప్లైయ్ గోదాములను తనిఖీ చేసిన డైరెక్టర్లు

**–సీజ్ చేసిన రేషన్ బస్తాలను తరలింపుపై అభ్యంతరం**



**నందికొట్కూరు,మే 30,ప్రభాతవార్త:**
స్తానిక సివిల్ సప్లైయ్ గోదాములను(ఎంఎల్ఎస్‌పాయింట్)రాష్ట్ర సివిల్ కార్పోరేషన్ డైరెక్టర్లు మహేష్‌నాయుడు, లక్ష్మీనారాయణ శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. గతంలో అధికారులు తనిఖీ చేసి సీజ్ చేసిన 110 బస్తాలను తరలిస్తుండంగా డైరక్టర్లు అభ్యంతరం తెలుపుతు సివిల్ సప్లైయ్ డి.యం. దృష్టికి తీసుకెళ్ళి పూర్తి వివరాలు తెలపాలన్నారు. స్టాక్‌ను పరిశీలించి బస్తాలను తూకం వేయగా 44,45 కి.లో. ఉండడంపై వారు అసంతప్తిని వ్యక్తం చేస్తు ఎందుకు ఇలా వస్తూన్నాయని వ్రాత పూర్వకంగా ఇవ్వాలని సివిల్ సప్లైయ్ డిప్యూటి తహసిల్దార్ నారాయణమ్మను ఆదేశించారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతు ప్రజాపంపిణి వ్యవస్తను క్రింది స్థాయి నుండి బలోపితం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, మంత్రి నాందెళ్ళ మనోహార్ అన్ని చర్యలు తీసుకుంటున్నారని,ఎండియుల ద్వారా రేషన్ ప్రజలకు సక్రమంగా అందడంలేదని అవినీతి జరుగుతుండడంతో వాటిని రద్దు చేసి జూన్ 1వ తేదీ నుండి డీలర్ల ద్వారా రేషన్ ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. అంతేకాక వచ్చే నెల నుండి సన్నబియ్యంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఇవ్వడం జరుగుతుందని, ఇకపై సివిల్ సప్లైయ్ లో ఎలాంటి అవకతవకులు జరగకుండా ప్రభుత్వ అన్ని చర్యలు తీసుకుంటుందని వారు తెలిపారు.

## నాటుసారా తయారీ కేంద్రాలపై పోలీసుల దాడులు

**నందికొట్కూరు,మే 30,ప్రభాతవార్త:**



కర్నూలు ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ శ్రీదేవి, అసిస్టెంట్ కమీషనర్ హానుమంతరావు, జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ సూపరింటెండెంట్ వి.రాముడు ఆధ్వర్యంలో పట్టణంలోని నీలిషికారి పేటలోని నాటుసారా తయారి స్థావరాలపై దాడులు నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ దాడులలో దాదాపు 900 లీటర్ల నాటుసారా తయారీకి సిద్దంగా ఉన్న బెల్లం ఊటను ధ్వంసం చేసి 70 లీటర్లను నాటుసారాను సీజ్ చేసి రాధ,ఫికారి రేణుక,షికారిగోల,షికారి మహేష్ అనే నలుగురిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సూపరింటెండెట్ రవికుమార్ తెలిపారు. అనంతరం నీలిషికారి కాలనీవాసులకు నవోదయం-2 కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్ రాజశేఖర్‌గౌడ్, నందికొట్కూరు సిఐ రామాంజేయులు, ఆత్మకూరు ఎస్సై వీరాస్వామి,సిబ్బంది పాల్గొన్నారు.

## అహల్యబాయ్ మూడు వందల శతాబ్ది ఉత్సవాలు



**కోవెలకుంట్ల, మే 30, ప్రభాతవార్త:**
కోవెలకుంట్ల పట్టణంలో పాండురంగ విఠలేశ్వరస్వామి దేవాలయ ఆవరణముగా పుణ్యశ్లోక రాజమాత అహల్యబాయ్‌త్రిశబ్ది ఉత్సవాలు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజ్జిగాళ్ల లింగన్న ఆధ ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా శుక్రవారం రాజమాత అహల్యబాయ్ చిత్రపటానికి పూలమాలవేసి లింగన్న నివాళులర్పించారు. ఈ సందర్భంగా లింగన్న మాట్లాడుతూ చిన్నవయసులోనే భర్తను కోల్పోయి రాజ్యభారాన్ని భుజాలకు ఎత్తుకొని శత్రువులతో పోరాడి వారిని ఓడించి ధ్వంసం చేసిన వందలాది దేవాలయాలను పునర్నిర్మాణం గావించి ప్రజలకు విద్యాలయాలు, సాగునీరు, తాగునీరు సమృద్ధిగా పంటలు పండించడానికి రైతులకు సహకరించి ప్రజాసేవ దేవాలయాల పరిరక్షణ ధ్యేయంగా పరిపాలన చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేదపాఠశాల విద్యార్థులు టీచర్ల జిల్లా ప్రతినిధి అప్పపోగువెంకటసుబ్బయ్య, మైనార్టీ నాయకులు మండల అధ్యక్షులు లోకేష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి.సుబ్బయ్య, స్థానిక మహిళలు పాల్గొని నివాళులర్పించారు.

## అంటువ్యాధులు ప్రభలే సీజన్ అప్రమత్తంగా ఉండాలి



**గోనెగండ్ల,మే,30,ప్రభాతవార్త**
వర్షాలు ప్రారంభమయ్యాయి అంటువ్యాధులు ప్రభలే సీజన్ కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా సంచార చికిత్స నోడల్ అధికారి డాక్టర .రఘు అన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఆయన పర్యటించారు.ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలోని పలు వీదులలో వర్షం కారణంగా నిలిచి ఉన్న నీటిలో దోమలు,ఈగలు ప్రభల కుండా ఉండేందుకు గాను దోమలు నివారణ మందును పిచికారి చేశారు.ఈ సందర్భంగా డాక్టర్.రఘు మాట్లాడుతూ వర్షాకాలం వస్తుంది కావున మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యూ,మెదడు వాపు వ్యాప్తు మొదలైనా రోగాలు ప్రభులుతాయి కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.దోమలు ప్రభల కూండా చూసుకోవాలని కోరారు.దోమల ద్వారనే మలేరియా వ్యాధి సోకుతుందని ఈ వ్యాధి చిన్న పిల్లలకు,గర్భిణీలకు ప్రమాదం అని తెలిపారు.కావున ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రంగా రంవళి,ఆరోగ్య విస్తరణ అధికారి హనుమంతు,మాధవి,ఆశా వర్కర్లు జైనాబీ,సుజాత,లక్ష్మి,ఖలీల్ పాల్గొన్నారు.

## చౌక డిపో దుఖాణాలను తనిఖీ చేసిన తాహశీల్దార్

**– 5వ తేదిల్లోగా వృద్దులకు,వికలాంగుల ఇళ్లకు వెళ్లి సరుకులందించాలి**



**కోడుమూరు,మే 30, ప్రభాతవార్త ః**
కోడుమూరు మండలంలో ఉన్న ఆయా చౌకడిపో దుఖాణాలను శుక్రవారం తాహాశీల్దార్ వెంకటేష్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో బాగంగా మండలంలోని వెంకటగిరి, అమడగుంట్ల,ముడుములగుర్తి గ్రామాలల్లోని డీలర్ల దుఖాణాలను తనిఖీ చేయడమే గాక వారి దగ్గర ఉన్న స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల పేదలకు అందించే నిత్యావసరుకుల పంపిణీలో ఎలాంటి అవకతవకలకు పాల్పడరాదని,అంతే గాక కార్డు దారుల నుంచి అదనపు వసూళ్లు చేసినా చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అంతే గాక డీలర్లు బియ్యం అందించే సమయంలో తూకాల మోసాలతో పాటు, అదనపు బరువులు పెట్టరాదన్నారు. నిత్యావసర సరుకుల పంపిణీలో ఎలాంటి అక్రమాలకు పాల్పడినా ఆ దుఖాణాల లైసెన్స్‌లను రద్దు చేస్తామన్నారు. ప్రతి నెల 1వ తేది నుంచి 5వ తేదిల్లోగా వికలాంగులకు,వృద్ధుల ఇళ్లకు డీలర్లు వెళ్లి నిత్యావసర సరుకులను అందించాలని సూచించారు. అంతే గాక నిత్యావసరకుల పంపిణీని ప్రతి నెల 15వ తేది వరకు సరుకులను అందించాలని, ఆ సమయంలో తప్పని సరిగా డీలర్లు అందుబాటుల్లో ఉండాలని ఆదేశించారు. మండలంలో ఉన్న 51 చౌక డిపో దుఖాణాలున్నాయని వీటిపై నిరంతరం తాము పర్యవేక్షిస్తామన్నారు.

## జిఓనెంబరు 77ను రద్దు చేసి ఫీజుల నియంత్రణ చట్టం అమలుచేయాలి



**చాగలమర్రి, మే 30, ప్రభాతవార్త:**
జిఓనెంబరు 77ను రద్దు చేసి కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల్లో అధికఫీజులను అరికట్టే విధంగా చట్టాన్ని తీసుకురావాలని తెలుగురాష్ట్ర స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఇండ్లజయరాజు ప్రభుత్వాన్ని కోరారు. చాగలమర్రి నగరంలోని టిఆర్ఎస్ఎఫ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదు ర్కొంటున్న సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు నిర్వ హించాలని నిర్ణయించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కడపలో ఏర్పాటుచేసిన తెలుగుదేశం మహానాడులో విద్యారంగం, నిరుద్యోగసమస్యలపై చర్చించకపోవడం అన్యాయమన్నారు. ప్రధానంగా గత విద్యాసంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఎంబర్స్‌మెంట్ విడుదల చేయాలని, విద్యాసంవత్సరం ప్రారంభమైన మొదటి రోజే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు అందించాలని కోరారు. అలాగే డిగ్రీలో ఆన్‌లైన్ అడ్మిషన్ల నిర్ణయాన్ని వెనక్కుతీసుకోవాలని డిమాండు చేశారు. జిఓనెం.77రద్దు చేసి పేద విద్యార్థులకు ఉన్నతచదువులు చదివేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధికఫీజులు నియంత్రించి పుస్తకాల వ్యాపారాన్ని అరికట్టాలని కోరారు. విద్యాశాఖ అధికారులు ముందస్తు అక్రమ అడ్మిషన్లు అధికఫీజులు అరికట్టడంలో ఘోరంగా విఫలమయ్యారని, భవిష్యత్తులో విద్యాశాఖ అధికారుల యొక్క నిర్లక్ష్యానికి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల్లో దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులు గోపి, కేశవ, నరసింహ, గౌతమ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్దంగా ఖాతాదారుల సేవా కేంద్రాలు

**– ఈకేవైసీ పేరుతో అదనపు వసూళ్లు**
**కోడుమూరు,మే 30, ప్రభాతవార్త ః**




కోడుమూరు పట్టణంలో ఉన్న ఆయా ప్రభుత్వ గుర్తింపు పొందిన వాణిజ్య బ్యాంకుల పరిధిలో ఏర్పాటు చేసిన ఖాతాదారుల సేవా కేంద్రాలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవ హరిస్తున్నాయన్న విషయం ఆలస్యంగా వెలుగు లోకి వచ్చాయి. బ్యాంకుల ద్వారా అందించే పలు సేవలకు ఖాతా దారులకు ఎలాంటి అసౌ కర్యాలకు గురికాకుడదనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఖాతాదారుల సేవా కేంద్రాలు ఆచరణలో ఖాతాదారులకు పలు ఇబ్బందులకు గురిచేయడమే గాక వారి నుంచి అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపనలు వెలుగులోకి రావడం గమనార్హం. వీటి గురించి ఆయా బ్యాంకుల మేనేజర్ల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకునే వారే కరువయ్యారని ఆయా గ్రామాల ఖతాదారులు విసుగుచెందుతున్నారు. ఇందుకు ఉదాహారణగా స్థానిక స్టేట్ బా ్యంకు ఆఫ్ ఇండియా అనుమతితో ఏర్పాటు చేసిన ఖాతాదారుల సేవా కేంద్రంలో పనిచేసే నిర్వాహకులు బ్యాంకు నిబంధనలను గాలికొదిలేశారన్న విషయం సర్వత్రావ్యక్తం అవుతోంది. ఈ సేవా కేంద్రంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ సేవలను నిర్వహిస్తున్నారని ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. అంతే గాక ఈ కేంద్రంలో ఈకేవైసీ పేరుతో ఖాతాదారుల నుంచి అదనపు వసూలు చేస్తున్నా ఇక్కడి బ్యాంకు మేనేజర్ తమకేమి అన్నట్లుగా వ్యవహరించడంపై ఆయా గ్రామాల ఖాతాదారులు పెదవిరుస్తున్నారు. ఖాతాదారుల సేవా కేంద్రంలో ఈకేవైసీ సేవలను నిర్వహించరాదన్న నిబంధనలను విస్మరించడం శోచనీయం. దీంతో కేంద్రంలో ఈకేవైసీ సేవలను నిర్వహిస్తూ ఖాతాదారుల నుంచి అదపనపు వసూలు చేసుకుంటూ సొమ్ముచేసుకుంటున్నారన్న విమర్శలు కూడా గుప్పుమంటునా ్నయి. ఇప్పటికైనా ఖాతాదారుల సేవా కేంద్రాలల్లో జరిగే మోసాలపై ఆయా బ్యాంకు మేనేజర్లు కలుగజేసుకొని అదనపు వసూళ్లను నిలుపదల చేయాలని ఖాతాదారులు కోరుతున్నారు. ఎస్.బి.ఐ మేనేజర్ వివరణ ః ఖాతాదారుల సేవా కేంద్రాలల్లో ఈకేవైసీ చేయడానికి అనుమతుల్లేవని కోడుమూరు ఎస్.బి.ఐ మేనేజర్ సుబ్బారావు తెలిపారు. ఇలాంటి సేవలందించాలంటే మరో చోట కౌంటర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సేవా కేంద్రాలల్లో పని చేసే నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు సేవలపై ఎలాంటి ఇబ్బందులు కల్గించరాదని సూచించారు.

## మండలానికి విద్యాకిట్లు వచ్చేశాయ్



**రుద్రవరం, మే 30, ప్రభాతవార్త**
ఈ ఏడాది విద్యాసంవత్సరానికి సంబంధించి రుద్రవరం మండలానికి విద్యాకిట్లు చేరుకున్నాయి.మరో 14రోజుల్లో పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. పాఠశాల ప్రారంభం రోజునే విద్యార్థులకు బ్యాగు, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్, నోటుబుక్కులు, తదితర వాటితో పాటు విద్యాకిట్లను విద్యార్థులకు అందించేందుకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు మండల విద్యాశాఖ అధికారులు సిద్దం చేస్తున్నారు. ఇప్పటికే విద్యాశాఖ ఉన్నతాధికారులు విద్యాకిట్లను మండల ఎంఆర్‌పి కేంద్రానికి సరఫరా చేశారు. ప్రభుత్వం సరే ్వపల్లిరాధాకృష్ణ విద్యాకిట్లపేరుతో ఒకటి నుంచి పదవతరగతి వరకు విద్యార్థులకు పంపిణీ చేయనుంది. రుద్రవరం మండలంలో 56పాఠశాలలకు బాలురు 2,169, బాలికలు 2,406తో కలిపి మొత్తం 4,575 మంది ఉన్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ విద్యార్థులకు సంబంధించి ఒకటి నుంచి పదవతరగతి వరకు బ్యాగు, యూనిఫాం, బుక్స్, తదితర విద్యాకిట్లను పాశాలలు ప్రారంభించిన వెంటనే అందజేస్తామని విద్యాశాఖ అధికారులు తెలిపారు. విద్యాకిట్లలో షూస్, బెల్టు, డిక్షనరీ రావాల్సి ఉందని అవి కూడ త్వరలో ఎంఆర్‌పి కేంద్రానికి ఉన్నతాధికారులు సరఫరా చేస్తారన్నారు. వాటిని కూడ పాఠశాలలు తెరిచిన వెంటనే విద్యార్థులకు అందజేస్తామని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

## నిరుపేదలకు ఇళ్ళ పట్టాలు మంజూరు చేయాలి



**ఆస్పరి,మే 30,ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్తానిక పార్టీ కార్యాలయంలో జూన్ 2వ తేదీన ఇంటి స్థలాలకై చేపట్టబోయే ధర్నా పోష్టర్లను విడుదల చేశారు. ఈ సంధర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతు గత వైకపా ప్రభుత్వ హాయాంలో గ్రామాల్లో రెండు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో సెంటున్నర ఇంటి స్థలాలు ఇచ్చారని,అది ఇల్లు నిర్మించుకునేందుకు స్థలం సరిపోక అలానే వదిలి పెట్టారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పట్టణంలో మూడు సెంట్లు, గ్రామాల్లో రెండు సెంట్లు ఇస్తామని సూపర్ సిక్స్ హామీలో భాగంగా హామీ ఇచ్చారని సంవత్సరం కావస్తున్న ఇంత వరకు ఆఊసేలేదన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని కోరుతు చేపట్టిన ధర్నాను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రంగన్న, హానుమంతు, గోవిందు, వీరశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్వర్ణామృత ప్రాసనం మందు పంపిణీ

**– ఏర్పాట్లు పూర్తి చేసిన అవోపా పట్టణాధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్‌గుప్తా**
**ఆదోనిలీగల్, మే30, ప్రభాతవార్త;**



ఆదోని పట్టణంలోని అభయాంజనేయస్వామి ఆలయ ఆవరణలో ఈనెల 31వ తేదీన(శనివారం) ఉదయం 6 గంటల నుంచి దాత, ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ స్వర్ణామృత ప్రాసనం మందు పంపిణీ చేస్తున్నట్లు అవోపా పట్టణాధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్‌గుప్తా శుక్రవారం తెలిపారు. ఆరు నెలల నుంచి 16 యేళ్లలోపు పిల్లలకు ఉచితంగా ఈ మందును అందిస్తున్నట్లు చెప్పారు. 9849478178 నంబర్‌ను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మందు పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రజాసమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం



**ఆలూరు రూరల్, మే 30, ప్రభాతవార్త:**
ప్రజాసమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆలూరు మండల టిడిపి కన్వీనర్ అశోక్ అన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వచ్చిన వినతులను టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడ్ పరిశీలించి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు పంపుతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నరసప్ప, కొమ్మురామాంజినేయులు, గూళ్యం రామాంజి, జిలానీ, అంజి, రాముయాదవ్, గుండయ్య, హనుమప్ప, వీరేష్‌లు పాల్గొన్నారు.

# మండలకేంద్రంలో పందుల.. స్వైరవిహారం

**- పట్టించుకోని పాలకులు, అధికారులు**

**చాగలమర్రి, మే 30, ప్రభాతవార్త**





రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నామమాత్రంగా నిర్వహిస్తూ అధికారులు, పాలకులు ఫోటోలకే పరిమితం చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ప్రతినెల మూడవశనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని చేపడుతున్నారు. మండలశాఖ అధికారులు కార్యక్రమాలపై అవగాహన కల్పించాల్సి ఉంది. కాని వారు నిర్లక్ష్యం వహించడంతో చెత్తకుప్పలు, దిబ్బలుగా మారి మురికి కంపు కొడుతున్నాయి. చాగలమర్రి పట్టణంలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. దీనివల్ల కాలానుగుణంగా వచ్చే జ్వరాలు వస్తాయని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అధికారులు చొరవచూపి శుభ్రం చేయించాలని కోరుతున్నారు. మురికికాలువల్లో చెత్తాచెదారం ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు వేయడంతో డ్రైనేజి ద్వారా ప్రవహిస్తున్న మురికినీరు రోడ్లపైకి ప్రవహిస్తున్నాయి. దీంతో దోమలకు ఆవాసాలు అవుతున్నాయి. కాలానుగుణంగా వచ్చే జ్వరాలకు కారణం కాకుండ చెత్తకుప్ప తొలగించి వర్షపునీరు యధావిధిగా డ్రైనేజికాలువలో ప్రవహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని పలు కాలనీవాసులు కోరుతున్నారు.

# స్వీపర్ ఈశ్వరమ్మ వైద్యురాలు అయిన వేళ.. వైద్యులతో పనేమి..!?



**వెలుగోడు, మే 30, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో స్వీపర్ ఈశ్వరమ్మ వైద్యురాలు అయినప్పుడు ..ఇక ఇక 2డ వైద్యులతో పనేమి ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. శుక్రవారం మద్దిలేటి అనే వ్యక్తి తీవ్రగాయాలతో వైద్యం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చాడు. వైద్యులు అందుబాటులో ఉన్న గంట గడిచిన పట్టించుకోక పోవడంతో అక్కడే స్వీపర్గా విధులు నిర్వహిస్తున్న ఈశ్వరమ్మ భాధితునికి వైద్య చికిత్సలు అంధించడం చర్చనీయాంశం అయింది. ఆ సమయంలో ముగ్గురు వైద్యులు, స్టాప్ నర్సు, ముగ్గురు కాంట్రాక్ట్ సిబ్బంది ఉన్న రోగులకు చికిత్సలు అంధించక పోవడంతో వైద్యులు ఉన్న లేక పోయిన ఒకటేనని విమర్శలు వినిపిస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద మధ్యతరగతి వారికి వైద్య సేవలు అంధించాలనే ఉద్దేశ్యంతో కోట్ల రూపాయలు వెచ్చించి వైద్యశాల నిర్మించి, లక్షల రూపాయల మందులు సరఫరా చేసిన, భారీ జీతాలు తీసుకుంటున్న వైద్యులు రోగుల పట్ల నిర్లక్ష్యం వహించడంపై ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ వైద్యశాలలో అన్ని అర్హతలు కలిగిన వైద్యులు ఉన్నారన్న నమ్మకంతో ప్రజలు వందల సంఖ్యలో ఆస్పత్రికి వస్తున్నారని, వారి పట్ల వైద్యులు నిర్లక్ష్యం వహించడం సమంజసం కాదని, దీనిపై జిల్లా వైద్యశాఖ అధికారులు స్పంధించి ప్రజలకు మెరుగైన వైద్యం సకాలంలో అందేలా చూడాని పలువురు కోరారు.

# జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడునెలలు పొడిగింపు

**- జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**

**నంద్యాల, మే 30, ప్రభాతవార్త ప్రతినిధి**



రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును మరో మూడు నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్రసమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు ఉత్తర్వులు జారీచేశారని జిల్లా కలెక్టరు, మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ జి.రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో రెన్యువల్చేసిన అక్రిడేషన్ల కాలపరిమితి మే 31న ముగుస్తున్న నేపథ్యంలో మీడియా అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడునెలలు పొడిగిస్తున్నట్లు కలెక్టరు తెలిపారు ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడునెలలు జూన్ 1, 2025 నుంచి ఆగస్టు 31, 2025 వరకు కొత్తకార్డుల జారీప్ర క్రియ కాని ఏదీ ముందు జరిగితే అప్పటివరకు సౌకర్యం వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు.

# సి.యం.రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



**నందికొట్కూరు, మే 30, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు రూ.1,01,563ల చెక్కును నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య పట్టణంలోని కోట వీధిలోని గాంతి సుబ్బారెడ్డికి అందజేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతు సి.ఎం.రిలీఫ్ ఓ వరంలాంటిదని ప్రభుత్వం ఇస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కన్వీనర్ బాస్కర్రెడ్డి, రమణారెడ్డి మోహన్రెడ్డి పలుచాని మహేశ్వర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుంకులమ్మ దేవర ఉత్సవాల్లో ఎంఎల్ఏ



**ఆలూరు రూరల్, మే 30, ప్రభాతవార్త**

ఆలూరు మండలం కురవల్లి గ్రామంలో వైకాపా నాయకులు మంజునాథ్ బుధవారం నిర్వహించిన సుంకులమ్మ అవ్వ దేవర ఉత్సవానికి ఆలూరు ఎంఎల్ఏ విరూపాక్షి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. ఆయన వెంట వైకాపా బుసినేవెంకటేష్, అరికెరవెంకటేశ్వర్లు, మల్లికార్జున, శివ, తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం

**కొత్తపల్లె, మే 30, ప్రభాతవార్త:** యోగాతో ఆరోగ్యంగా ఉంటారని తహశీల్దార్ ఉమారాణి అన్నారు. ఆమె తహశీల్దార్ కార్యాలయం నందు నిర్వహిస్తున్న యోగా శిక్షణ కార్యక్రమంలో బుధవారం పాల్గొన్నారు. అందరితో కలిసి యోగా అసనాలు చేశారు. రోజువారి జీవితంలో యోగా దినచర్యగా మార్చుకుంటే ఆరోగ్యసమస్యలు దూరం అవుతాయన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ మేరి, డిప్యూటి తహశీల్దార్ అరుణ, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.



# ఆ గ్రామ మురికి నీరు పెద్దకొపెర్లకు శాపమా..!?

**: కప్పలవాగులోకి డ్రైనేజి వాటరు విడుదల**

**: ఆ గ్రామానికి అ నీరే మంచినీటి అవసరాలు**

**: డ్రైనేజి వాటరుతో వ్యాదుల బారీన పడుతున్న పెద్దకొపెర్ల జనం**



**కోవెలకుంట్ల, మే 30, ప్రభాతవార్త**

ఆ గ్రామానికి సంబందించిన డ్రైనేజి నీరు మొత్తం అంతా కప్పలవాగులోకి విడుదల చేస్తున్నారు. అయితే అదే నీటికి పెద్దకొపర్ల గ్రామస్తులు మంచినీటి అవసరాలకు వాడుకుంటున్నారు. దీనితో చిన్నకొపెర్ల డ్రైనేజి వాటరే పెద్దకొపెర్లకు శాపమైందని గ్రామస్తులు అంటున్నారు. వివరాలోకి వెల్లితే కోవెలకుంట్ల మండలంలోని పెద్దకొపర్ల, చిన్నకొపెర్ల సమీప గ్రామాలు రెండింటి మధ్య కేవమలు పర్లాంగు దూరము కూడా వ్యత్యాసము లేదు. ఈ రెండు గ్రామాల మధ్య కప్పలవాగు ప్రవహిస్తుంది. అయితే వేసవిలో ఈవాగులో నీటి ఉధృతి పూర్తిగా తగ్గుతుంది. వర్షాకాలంలో మాత్రము చాలా ఉధృతముగా ప్రవహిస్తుంది. దీనితో ఎంత మురికి ప్రవహించిన కనిపించదు. అయితే వేసవిలో నీటి ప్రవాహము ఉండదు కాబట్టి మురికి దురువాసమున వెదజల్లుతుంది. అదే పెద్దకొపెర్ల గ్రామ ప్రజలకు శాపము అవుతుంది. అక్కడ 6 బొర్లు ఉన్నాకూడా ఒక్కటి కూడా పని చెయ్యడము లేదు. దీనితో గత పంచాయితీ ఎన్నికల సమయంలో సర్పంచుగ పోటీ చేసిన వెంకటేశ్వరరెడ్డి విజయం సాదిస్తే కప్పలవాగులో మోటారు అమర్చి మంచినీటి అవసరాలుతీరుస్తామని చెప్పారు. అందుకు అనుగుణముగా విజయం సాదించిన వెంటనే అక్కడ విద్యుత్ మోటారు అమర్చారు. దీనితో వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు కాని ఒక్క వేసవిలో మాత్రమే చిన్నకొపెర్ల డ్రైనేజి వాటరుతో ఇక్కడ జనము వ్యాదులు బారీన పడుతున్నారుని గ్రామానికి చెందిన వెంకటసుబ్బారెడ్డి, చంద్రలు వాపోయారు. ముఖ్యంగా ఈ నీటిని వాడటముతో శరీరము మీద దురుదలు పుట్టి బొబ్బలు వస్తున్నాయని అలాంటి చాలా మంది వ్యాదులు బారీన పడుతున్నారు. ఈవిషయాన్ని మండల అర్డబ్యుయస్ ఎఈదృష్టికి పలు మార్లు తీసుకుని వెల్లామని కాని ఎలాంటి స్పందన లేదని వాపోయారు. దీనిపై జిల్లా కలెక్టరు అయిన చొరవ తీసుకుని పెద్దకొపెర్ల గ్రామస్తులను వ్యాదుల బారీ నుండి రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# సబ్సిడీపై వేరుశనగ విత్తనాల పంపిణీ

**- వెల్దుర్తి మండలానికి 620 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు మంజూరు..**

**వెల్దుర్తి, మే30, ప్రభాతవార్త :**

వెల్దుర్తి మండలంలోని రైతులకు సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తున్నామని మండల వ్యవసాయాధికారి (ఏఓ) అక్బర్బాష తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని చెరుకులపాడు రైతుసేవాకేంద్రంలో శుక్రవారం సబ్సిడీ విత్తనాలను పరిశీలించారు. అనంతరం ఏఓ మాట్లాడుతూ వెల్దుర్తి మండలానికి 620 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు మంజూరు అయ్యాయన్నారు. మండలంలోని అన్ని గ్రామాల రైతుసేవా కేంద్రాలలో కదిరి 6 రకం వేరుశనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కావలసిన రైతులు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించాలన్నారు. రాయితీ వివరాలు క్వింటానికి పూర్తి ధర రూ.9300 ఉందన్నారు. ఇందులో రాయితీ 40 శాతం రూ.3720 పోగా రైతువాటా రూ.5580 చెల్లించాలన్నారు. ప్రత్తి పంటపై రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారన్నారు. రైతులంతా తాము కొనుగోలు చేసే విత్తనాలకు, ఎరువులు, పిచికారి మందులకు సంబంధించి బిల్లు వేయించుకొని రసీదు పొందాలని ఏఓ సూచించారు.



# ఉమామహేశ్వర స్వాముల వారిని దర్శించుకున్న.. డుండి రాకేష్

**: ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డుండి రాకేష్ కు ఘన స్వాగతం పలికిన ఆర్యవైశ్య ప్రముఖులు ..**



**బనగానపల్లె రూరల్ (మే 30 ) ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి అమ్మవార్లను తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగాల రాష్ట్ర అధ్యక్షులు, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏపీ రాష్ట్ర చైర్మన్ డుండి రాకేష్ దంపతులు స్వామివారిని శుక్రవారం నాడు దర్శించుకోవడం జరిగింది. ముందుగా డుండి రాకేష్ బనగానపల్లె చేరుకోగానే ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టిడిపి నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య కార్యాలయం దగ్గర ,న్యాయవాది నాగేంద్రారెడ్డి, సాదు కొట్టం వెంకటేష్, బండారు ప్రకాష్ తదితరులు కలిసి దుశ్యాలువతో స్వాగతం పలుకారు. అనంతరం యాగంటి ఆలయం చేరుకోగానే ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు.

# జూనియర్ అసిస్టెంట్ వర్సెస్ కంప్యూటర్ ఆపరేటర్

**- ఎంపిడిఓ సాక్షిగా ఇరువురి మధ్య ఘర్షణ**



**ఆలూరు రూరల్, మే 30, ప్రభాతవార్త :**

ఆలూరు మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ శశికళ, కంప్యూటర్ ఆపరేటర్ మధ్య శుక్రవారం మాటామాటాపెరిగి ఎంపిడిఓ మద్దులేటిస్వామి సమక్షంలో ఒకరినొకరు కొట్టుకున్నారు. కంప్యూటర్ ఆపరేటర్ సింగ్ దుర్భాషలాడి తనపై దాడి చేశారని జూనియర్ అసిస్టెంట్ శశికళ ఫిర్యాదు చేసింది. మరో వైపు జూనియర్ అసిస్టెంట్ తనపై ఇష్టానుసారంగా మాట్లాడి దాడి చేసిందని కంప్యూటర్ ఆపరేటర్ ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కార్యాలయంలో జరిగిన గొడవపై సిబ్బందిని విచారించారు. చివరకు ఉద్యోగులంత కలిసి ఇరువురి మధ్య రాజీ కుదిర్చారు.

# గుండెపోటుతో వైసిపి నాయకుడు మృతి

**- రూ.20,000 ఆర్థికసాయం చేసిన ప్రదీప్‌రెడ్డి**



**మంత్రాలయం, మే 30, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు తలారి మల్లేష్(40) గుండెపోటుతోమృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి వైసిపి నాయకుడి కుటుంబాన్ని ఆదుకోవాలనే ఆదేశాల మేరకు వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్రెడ్డి మృతిచెందిన నాయకుడి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.20,000 ఆర్థిక సాయం చేశారు. మల్లేష్ కుటుంబాన్ని ఎల్లప్పుడూ అండగా ఉంటామని ప్రదీప్రెడ్డి హామీ ఇచ్చారు. వీరివెంట వైసిపి నాయకులు రోగప్ప, లక్ష్మయ్య, రవిరెడ్డి, మేకల నారాయణ, రాము తదితరులు ఉన్నారు.

# కెజిబివిలో పూర్తయిన అడ్మిషన్‌ల భర్తీ

**మంత్రాలయం, మే 30, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో ఉన్న కెజిబివిలో అడ్మిషన్ల భర్తీ పూర్తయినట్లు ప్రిన్సిపల్శాంతి శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు అడ్మిషన్లు పూర్తిఅయినట్లు పేర్కొన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికిగాను 6నుండి 9వరకు అదేవిధంగా 10వ తరగతి వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న విధ్యార్థినీలకు జిల్లా ఉన్నతాధికారుల నుండి ఎంపిక చేశారన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరానికి 40 సీట్లకు గాను 24మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నట్లు వెల్లడించారు. మిగిలిన సీట్లు ఆన్లైన్లో వస్తాయన్నారు. ప్రస్తుతం కెజిబివిలో ఎలాంటి సీట్లు ఖాళీ లేవన్నారు. కావున ప్రతిఒక్కరు ఈ విషయాలను గుర్తించుకోవాలని సూచించారు.